క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి కృషి



బోరు వేయిస్తున్న రాజేందర్‌రెడ్డి తదితరులు

యాలాల: ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చొరవతోనే గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ముసిరిపేట్, కుర్వ గల్లీలో ఎమ్మెల్యే సహకారంతో బోర్లను వేయించామన్నారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ..కాలనీలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ఎమ్మెల్యేను అడిగిన వెంటనే బోర్లను మంజూరు చేయించారన్నారు. ఇప్పటికే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగయ్య, మారుతి, శేఖర్, అశోక్ నాయిూ, నర్సింహులు, లాలప్ప, రాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్: పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఓలను నియమించినట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పార్టీ నుంచి బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఓటరు లిస్టును పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే బీఎల్‌ఓలకు సూచించాలన్నారు. త్వరలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు రమేశ్‌బాబు, మధుయాదవ్, కృష్ణంరాజు, కృష్ణ యాదవ్, బాల్‌రెడ్డి, తలారీ శేఖర్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన సభను జయప్రదం చేయాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పరిగి: సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. గిరిజన హక్కుల సాధనకు సేవాలాల్ సేన ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను చిన్న చూపు చూస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రవినాయక్ కిషన్‌స్వామి, గోపాల్‌నాయక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో మరమ్మతులు

మురుగు కాల్వను శుభ్రం చేయించిన దాత



పనులు చేయిస్తున్న గ్రామస్తుడు భీమయ్యగౌడ్

దుద్యాల్: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన కోట్ల భీమయ్య గౌడ్ సొంత ఖర్చులు వెచ్చించి మంగళవారం దారి ప్రక్కన ఉన్న మురుగు కాల్వను శుభ్రం చేయించారు. గ్రామంలోని పీర్ల మజీద్ సమీపంలో పెద్ద మురుగు కాల్వ ఏర్పడింది. దీంతో అక్కడి నుంచి పొలానికి వెళ్లి వచ్చేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయాన్ని గమనించిన అదే గ్రామానికి చెందిన దాసుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి సహకారంతో దారి కోసం మరమ్మతు పనులు చేయించారు. దీనికోసం దాదాపు రూ.4 వేలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో చేసేదేమి లేక తనే సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించామని తెలిపారు.

శ్రీవారి ఆలయంలో పూజలు

కొడంగల్: పట్టణంలోని బాలాజీనగర్‌లో వెలసిన శ్రీ పద్మావతి సమేత మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు చేశారు. ఆలయంలో స్వామివారి ప్రతిష్ఠాపన దినోత్సవాన్ని వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన ఈ దేవాలయంలో స్వామివారి వార్షికోత్సవం సందర్భంగా పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కాంగ్రెస్ హయాంలోనే మేలు

- రైతుల ఖాతాల్లో భరోసా జమ
- సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం



తాండూరు రూరల్: సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తాండూరు రూరల్: కాంగ్రెస్ హయాంలోనే రైతులకు మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప పేర్కొన్నారు. మంగళవారం తాండూరు మండలం గౌతపూర్ చౌరస్తా వద్ద రైతు భరోసా సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగప్ప మాట్లాడుతూ..ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులు విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాగు ఖర్చుల కోసం..

కొడంగల్: కొడంగల్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం భరోసా డబ్బులు చెల్లించిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, యువజన కాంగ్రెస్ సమన్వయకర్త కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రూ.318కోట్లు జమ..

కుల్కచర్ల: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో రైతు భరోసా విడుదల చేయడంతో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో రూ.318కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కె కమిటీ డైరెక్టర్లు ఎల్లయ్య, భరత్‌కుమార్ రెడ్డి, సాయన్న, బాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

15 ఎకరాల వరకు..

బంట్వారం: రైతు భరోసా పథకం కింద అన్నదాతల ఖాతాలో 15 ఎకరాల వరకు డబ్బులు జమ చేయడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం బంట్వారం రైతు వేదికలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

రైతు భరోసా ఏకకాలంలో..

బొంరాస్‌పేట: రైతు భరోసా డబ్బులు ఏకకాలంలో చెల్లించి రైతుల ఇంట సంబరాలు నింపారని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సీఎం సందేశాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, కాంగ్రెస్ నాయకులు వీక్షించారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి రామ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్ పాల్గొన్నారు.

రైతాంగ అభ్యున్నతికి కృషి

దోమ: రైతాంగ అభ్యున్నతికి ప్రభుత్వం విశేశ కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దోమ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆయా గ్రామాల రైతులతో కలిసి సంబురాలు చేసుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ప్రభాకర్‌రెడ్డి, బద్రి, శాంతుకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్: సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు



బంట్వారంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

- అంతరాయం లేకుండా సరఫరా
- ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్‌రెడ్డి



కొత్త స్తంభం ఏర్పాటు చేయిస్తున్న అధికారులు

ధారూరు: వినియోగదారులు, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధారూరు మండల కేంద్రంలోని వ్యవసాయ పొలాల్లో లూజ్‌లైన్లు ఉన్న చోట్లలో తీగలను లాగి సరిచేశారు. దూరం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలను బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్ల మధ్య దూరం ఎక్కువగా ఉంటే కొందరు రైతులు కర్రలు పెట్టి సరిచేసుకునే ప్రయత్నం చేశారని, ఫిర్యాదులు వస్తే అలాంటి చోట్లలో కొత్త స్తంభాలను వేయిస్తున్నామన్నారు. లూజ్‌లైన్లు ఉంటే బలమైన ఈదురు గాలులు వీచే సమయంలో ఒకదానికొకటి తగిలి సరఫరా నిలిచిపోయేదన్నారు. ఫలితంగా తనకు, విద్యుత్ సబ్ స్టేషన్లకు ఫోన్‌కాల్స్ వచ్చేవని ఆయన పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కూడా సిబ్బంది ద్వారా పనులు చేయిస్తూ అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలో ఎక్కడైన లూజ్‌లైన్లు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, సిబ్బంది ద్వారా సరిచేయిస్తామని ఆయన రైతులకు, వినియోగదారులకు సూచించారు.

ప్రజారంజక పాలన అందిస్తున్న బీజేపీ

పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

తాండూరు టౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందని పట్టణాధ్యక్షుడు నాగారం మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మల్‌రెడ్డిపల్లిలో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పేదరిక నిర్మూలన బీజేపీతోనే సాధ్యమన్నారు. బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతి గ్రామానికి అందుతున్నాయన్నారు. 11ఏళ్ల మోదీ పాలనలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి మెరుగు పడిందన్నారు. దేశ ఔన్నత్యాన్ని కాపాడుతూ, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ప్రధాని అత్యుత్తమ పాలకుడిగా చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సాహు శ్రీలత, భద్రేశ్వర్, కృష్ణ, సాయిలు, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఐడీ కార్డుల అందజేత



ఐడీ కార్డులు అందుకుంటున్న ఉపాధ్యాయులు

దుద్యాల్: పీఆర్టీయూ సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులను సంఘం రాష్ట్ర సెక్రటరీ వేణుగోపాల్ మంగళవారం అందజేశారు. మండల పరిధిలోని హకీంపేట్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతామన్నారు. దుద్యాల్ మండల వ్యాప్తంగా 60 మందికి పైగా అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తంరెడ్డి
- ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



వీరారెడ్డిపల్లిలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న పురుషోత్తంరెడ్డి తదితరులు

తాండూరు రూరల్: అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గత బీఆర్‌ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సేవచేస్తే సంతృప్తి



బ్యాగులు పంపిణీ చేస్తున్న శంకర్‌యాదవ్

కొత్లాపూర్‌లో బ్యాగుల పంపిణీ

తాండూరు రూరల్: పేద విద్యార్థులకు సేవచేస్తే సంతృప్తి కలుగుతుందని పట్టణంలోని సాయిపుత్ర హోమ్స్ అధినేత బావనోళ్ల శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు మండలం కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్‌యాదవ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జొన్నల వినోద్, ఏఎంసీ చైర్మన్ నాగమ్మ, వీఓఏ భాగ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి సునీత, ఉపాధ్యాయులు శారద, శ్వేత, వజ్రమాల నాయకులు అభినవ్, సాయి యాదవ్, కిరణ్, మల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో శ్రీనివాస్, ఉపాధ్యాయులు

ప్లేట్ల పంపిణీ

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని రాంపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌తో పాటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన లగిశెట్టి శ్రీనివాస్ మంగళవారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్లులు, నోట్ బుక్‌లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మొయినుద్దీన్, ఉపాధ్యాయులు విశ్వేశ్వర్, వెంకట్ రెడ్డి, ఉమేష్, నర్సింలు, అరుణాభాయి, మల్లికార్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవం

కుల్కచర్ల: బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు బోనాలు సమర్పించి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీరంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠించి మూడు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో బోనాలతో మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూజలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న హెచ్‌ఎం జ్యోతి పరమేశ్వరి, గ్రామస్తులు

బొంరాస్‌పేట: మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామాన్ని ఎంఈఓ రవినాయక్ మంగళవారం సందర్శించారు. స్థానిక పాఠశాలలోని ప్రహరీ, అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల కొరత, వాటర్ సంప్ తదితర విషయాలను హెచ్‌ఎం జ్యోతి పరమేశ్వరి వివరించారు. సమస్యలు పరిష్కరించాలని హెచ్‌ఎం, గ్రామస్తులు కలిసి ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని పంచాయతీ భవనం వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. పాఠశాల పరిసరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

హైవే విస్తరణ లేక వెనుకబాటు



సమావేశంలో హైవే విస్తరణ సాధన సమితి సభ్యులు

పరిగి: జాతీయ రహదారి 163 విస్తరణ లేకపోవడంతోనే పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ వెనుకబడి ఉన్నాయని హైవే విస్తరణ సాధన సమితి స్టీరింగ్ కమిటీ మెంబర్ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ లేకపోవడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. హైదారాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. చాలా మంది సకాలంలో వైద్యం అందక చనిపోతున్నారని గుర్తు చేశారు. ఏళ్ల క్రితం వేసిన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యిందని వివరించారు. జాతీయ రహదారి విస్తరణ కోసం ఉమ్మడి రాష్ట్రంలోనే నిధులు విడుదలైనప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైవే రోడ్డు విస్తరణ సాధనే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకట్, ఆనంద్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఈ నెల 27న కాంగ్రెస్ సమావేశం

మర్పల్లి: ఈ నెల 27న వికారాబాద్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ సమావేశానికి మండలం నుంచి యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షుడు జగదీశ్వర్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.

◆ దుండగులను కఠినంగా శిక్షించాలి

దోమ: కుల్కచర్ల మండలం పుట్టపహాడ్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. అనంతరం మంగళవారం దోమ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బందేయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ నేతలు రమేశ్, శ్రీనివాస్, గణేశ్, లక్ష్మణ్, శేఖర్, విజయ్ కుమార్, నరసింహులు, ప్రవీణ్, నరేశ్, శశి కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ మొక్కల సంరక్షణకు చర్యలు

దోమ: నర్సరీల్లో మొక్కల సంరక్షణకు ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ బ్యామా తెలిపారు. మంగళవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి పెద్దతండా గ్రామ పంచాయతీని సందర్శించి నర్సరీ, ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న వనమహోత్సవానికి మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి నర్సరీలో మొక్కలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించి మాట్లాడారు. నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

పూడూరు: పాఠశాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపి జిల్లా అధికార ప్రతినిధి కొండాల రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కొడుకు పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని కంకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తన వంతు సహాయంగా రూ. 10వేలు పాఠశాల హెచ్‌ఎంకు అందజేశారు.

◆ రైతుల సంక్షేమానికి కృషి

పరిగి: రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ జర్నలిస్టులకు ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయాలి

బొంరాస్‌పేట: మండల కేంద్రంలో జర్నలిస్టులకు ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్‌కు వినతిపత్రం అందజేసి సమస్యలు విన్నవించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని నర్సింలుగౌడ్ హామీ ఇచ్చారు.

పంటల సాగులో మెలకువలు అవసరం

సీఎం ప్రసంగాన్ని వీడియోకాన్ఫరెన్స్‌లో వీక్షించిన రైతులు, అధికారులు



దేవర్‌ఫసల్‌వాడ్ రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు అధికారులు

దౌల్తాబాద్: రైతుల అభివృద్ధికి ఏర్పాటు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ లావణ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దేవర్‌ఫసల్‌వాడ్ గ్రామంలో రైతువేదికలో రైతు నేస్తం వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నిఖిల్, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణలు



గోరేపల్లి గ్రామ కమిటీ సభ్యులతో ఎమ్మార్పీఎస్ నాయకులు

యాలాల: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండావిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు యాలాల మండల ఇన్‌చార్జి మెట్లి సూర్యప్రకాశ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోరేపల్లి, నాగసముందర్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. గోరేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రోషన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బలరాం, నాగసముందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శివకుమార్, నరేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రప్ప, గోపాల్, రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ

మర్పల్లి: రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ చేయడం సంతోశించ దగ్గ విషయమని మర్పల్లి సహకార సంఘం చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు భరోసా విజయోత్సవ సభను మండల పరిధిలోని సిరిపూరం, పట్లూర్, బిల్‌కల్ గ్రామాల్లో నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్‌ను ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు వీక్షించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కంది విత్తనాలను తమ పొలాల్లో సాగు చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సహకార సంఘం చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మహేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్లూర్‌లో..

మండల పరిధిలో పట్లూర్ గ్రామంలోని రైతువేదికలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల సురేశ్, సీనియర్ నాయకుడు జీ సుభాష్ యాదవ్, ఉప్పరి నాగేశ్, దివాకర్ ఏఈఓ ప్రశాంత్, రైతులు సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. అనంతరం కంది విత్తనాలను పంపిణీ చేశారు.

రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

బొంరాస్‌పేట: జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ జయకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయశాఖ నుంచి ఏడీఏ శంకర్ రాథోడ్ ఆదేశాల మేరకు సరఫరా అయిన కంది విత్తనాలను రైతులకు అందజేశారు. ఏఎంసీ డైరెక్టర్ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నర్సింలుగౌడ్, రాంచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, ఏఈఓలు ఎండీ వసీమ్, స్వాతి, శైలజ, పవన్‌యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి: పట్లూర్ రైతు వేదికలో విత్తనాలు పంపిణీ చేస్తున్న సురేశ్, సుభాష్‌యాదవ్ తదితరులు